వధూవరులకు మాజీ ఎమ్మెల్యే రెడ్యా ఆశీర్వాదం

వధూవరులను ఆశీర్వదిస్తున్న డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ, ఫిబ్రవరి 15: మండలంలోని తండా ధర్మారంలో గుగులోత్ టాకు నాయక్, బుజ్జుల కుమార్తె రాజేశ్వరీ వివాహం విశ్వనాథ్‌తో శనివారం జరుగగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీలు గుగులోత్ వెంకన్న, అరుణా రాంబాబు, మాజీ కోఆప్షన్ మెంబర్ అయూబ్ పాషా, లక్పతి ఉన్నారు.

2008 డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 15 : ప్రభుత్వ ఆదేశాల మేరకు 2008 డీఎస్సీ అభ్యర్థుల క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లను శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పరిశీలించినట్లు డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో మొత్తం 52 మంది అభ్యర్థులు ఉండగా 40 మంది సర్టిఫికెట్లను పరిశీలించినట్లు పేర్కొన్నారు. మిగతా వారివి ఆదివారం పరిశీలించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు రాజు కోట్యా, బాలాజీ, స్కూల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

న్యాయ సేవలపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న సివిల్ జడ్జి మట్ట సరిత

పెద్దవంగర, ఫిబ్రవరి 15: మండలంలోని చిన్న వంగర పాఠశాలలో న్యాయ సేవలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సివిల్ జడ్జి మట్టా సరిత హాజరై విద్యార్థులకు వారి హక్కులు, న్యాయ పరమైన సహాయం గురించి వివరించారు. న్యాయ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై రాంజీ నాయక్, స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అదనపు చార్జీలు వసూలు చేయొద్దు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 15 : జిల్లాలోని మీ సేవ కేంద్రాల్లో ప్రజల నుంచి అదనంగా రుసుము వసూలు చేయవద్దని ఈడీఎం ప్రశాంత్ అన్నారు. శనివారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని మీ సేవ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సేవ కేంద్రాలకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, కేంద్రాల్లో ఆపరేటర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. మీ సేవ కేంద్రాల ద్వారా సమస్యలు ఉంటే 1100 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

క్రీడాకారులకు టీషర్టుల పంపిణీ

క్రీడాకారులకు టీషర్టులు అందజేసిన అనిల్

చిన్నగూడూరు, ఫిబ్రవరి 15 : మండల కేంద్రానికి చెందిన కబడ్డీ క్రీడాకారులకు స్థానిక యువకుడు గంగాధరి అనిల్ శనివారం టీషర్టులను అందజేశారు. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో కొద్ది నెలలుగా కబడ్డీ, వాలీబాల్ క్రీడలను స్థానిక యువకులు సాధన చేస్తున్నారు. వారు వివిధ గ్రామాల్లో జరిగే పోటీలకు వెళ్లేందుకు టీషర్టును అందించినట్లు అనిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ నాగేశ్వర్, అనిల్‌గౌడ్, ఉప్పలయ్య, అఖిల్, వినయ్, రాజు, లింగరాజు పాల్గొన్నారు.

'కస్తూర్బా' భవనానికి మోక్షమెప్పుడో?

- అసాంఘిక కార్యకలాపాలకు నిలయమవుతున్న స్కూల్ బిల్డింగ్
- 80 శాతం పనులు పూర్తి..
- వచ్చే ఏడాదైనా ప్రారంభమయ్యేనా?
- విద్యార్థుల ఎదురుచూపు


కస్తూర్బాగాంధీ పాఠశాల నూతన భవనం

పశువుల పేడతో అపరిశుభ్రంగా ఉన్న పాఠశాల గదులు

పాఠశాల ఆవరణలో మద్యం సీసాలు

చిన్నగూడూరు, ఫిబ్రవరి 15 : మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ నూతన భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలాయి. దీంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. త్వరగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు ఉపయోగంలోకి తీసుకురావాలని వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు కోరుతున్నారు. చిన్నగూడూరు నూతన మండలంగా ఏర్పడినందున గత ప్రభుత్వం కస్తూర్బా పాఠశాలను మంజూరు చేసింది. మొదట అద్దె భవనంలో కొనసాగగా విద్యార్థినుల రక్షణ కోసం గిరిజన బాలుర వసతి గృహంలోకి మార్చారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్‌రూంలు, ప్లేగ్రౌండ్ తదితర సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గత ప్రభుత్వంలో కస్తూర్బా పాఠశాల నూతన భవనానికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆగష్టు 2021లో శంకుస్థాపన చేశారు. ఇందుకోసం అప్పటి ప్రభుత్వం రూ.3.50కోట్లు మంజూరు చేయగా భవన నిర్మాణ పనులను 80 శాతం పూర్తయ్యాయి. గోడలకు ప్లాస్టింగ్, ఫ్లోర్‌లో బండలు పెండింగ్‌లో ఉన్నాయి. కస్తూర్బా పాఠశాలకు కేటాయించిన స్థలంలో తన భూమి ఉందంటూ స్థానిక రైతు వెంకన్న కోర్టును ఆశ్రయించడంతో పనులు నిలిచిపోయాయి. ఈ విషయంపై గ్రామస్తులు ప్రస్తుత ఎమ్మెల్యే రామచంద్రునాయక్ దృష్టికి తీసుకెళ్లగా సమస్యను త్వరలోనే పరిష్కరించి పాఠశాల భవనాన్ని వాడుకలోకి తీసుకొస్తామని కొన్ని నెలల క్రితం స్థానికులతో చెప్పారు. పాఠశాలలో 190 మంది విద్యార్థులు ఉండగా, పదో తరగతిలో 37 మంది ఉన్నారు. ఇప్పటికే సొంత భవనాలు ఉన్న పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసి ఇంటర్ చదువులకు ప్రభుత్వం అనుమతులు ఇస్తున్నది. వచ్చే విద్యాసంవత్సరం వరకైనా కస్తూర్బా పాఠశాలను సొంత భవనంలోకి మార్చి విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులోకి తేవాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా

గ్రామ శివారులో అసంపూర్తిగా ఉన్న కస్తూర్బా పాఠశాల భవనం మందుబాబులు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. మరికొందరు రైతులు తమ పశువులను భవనంలోనే కట్టేస్తున్నారు. దీంతో గదులన్నీ పేడతో అపరిశుభ్రంగా మారాయి. స్థానిక ఎమ్మెల్యే, అధికారులు ఇప్పటికైనా చొరవ చూపి కస్తూర్బా భవనాన్ని వాడుకలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

నూతన భవనాన్ని వినియోగంలోకి తేవాలి

పెండింగ్ పనులను పూర్తి చేసి కస్తూర్బా నూతన భవనాన్ని విద్యార్థినులకు అందుబాటులోకి తేవాలి. అలాగే, అప్‌గ్రేడ్ చేసి, జూనియర్ కళాశాలకు అనుమతించాలి. స్థానికంగా జూనియర్ కాలేజీ లేకపోవడంతో అమ్మాయిలను చదువు కోసం మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్ తదితర ప్రాంతాలకు పంపించాల్సి వస్తున్నది. చాలీచాలని వసతులతో ప్రస్తుతం ఉన్న భవనంలో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి, వచ్చే విద్యాసంవత్సరానికి నూతన భవనంలోకి కస్తూర్బా పాఠశాలను మార్చాలి.

– మాచర్ల నవీన్, మనరజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, చిన్నగూడూరు

ఇంటర్ ప్రాక్టికల్స్ పరిశీలన

మోడల్ స్కూల్‌లో ప్రాక్టికల్స్‌ను పరిశీలిస్తున్న ఇంటర్మీడియట్ అధికారి మాదార్‌గౌడ్

నర్సింహులపేట, ఫిబ్రవరి 15 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రాక్టికల్‌ను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సీహెచ్ మాదార్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఎంపీసీ, బైపీసీ ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రాక్టికల్ జరుగుతుండడంతో వాటినని పరిశీలించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

ముద్దాయిని ఖమ్మం జైలుకు తరలిస్తున్న ఎక్సైజ్ అధికారులు

తొర్రూరు, ఫిబ్రవరి 15 : గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తొర్రూరు ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ ఆర్ ప్రవీణ్ హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా తొర్రూరు డివిజన్ పరిధిలో ప్రత్యేక దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గుడుంబా విక్రయిస్తున్న ధారావత్ యాకుబ్(దుబ్బతండా, తొర్రూరు), ధారావత్ శ్రీను (వంపు తండా, పెద్దవంగర), బొమ్మనబోయిన వెంకన్న(తొర్రూర్)ను పట్టుకుని గతంలో తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ ముగ్గురు బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించడంతో వారిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట ప్రవేశపెట్టామని తెలిపారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు ఒకరి ఖమ్మం జైలుకు తరలించగా మిగతా ఇద్దరికి రూ.90వేల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తొర్రూరు ఎక్సైజ్ ఎస్సై రవళీరెడ్డి, శ్రీనివాస్, గౌస్ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన యాత్రలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

డోర్నకల్ విద్యార్థుల విజ్ఞాన యాత్ర

డోర్నకల్, ఫిబ్రవరి 15 : వికసిత్ భారత్ పథకంలో భాగంగా శనివారం డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు విజ్ఞాన యాత్రకు వెళ్లారు. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్, కిన్నెరసాని రిజర్వాయర్‌ను సందర్శించారు. పవర్ ప్లాంట్ పనితీరు, వ్యవసాయ విద్యుత్ వినియోగం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం బండి నరసింహారావు, ఉపాధ్యాయులు అప్పిరెడ్డి, శంకర్, శ్రీనివాస్, అమీనా, వసంత రాణి, శంకరయ్య, బిచ్చు, రమేశ్, ధమయంతి పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' వాల్ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

గార్ల, ఫిబ్రవరి 15 : ఆరు గ్యారెంటీల అమలు కోసం ఈ నెల 20న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని న్యూడెమోక్రసీ మండల నాయకుడు జీ సక్రు కోరారు. శనివారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సూత్రపు మనోహర్, వీరభద్రం, భద్రయ్య, మాన్య నాయక్ పాల్గొన్నారు.

వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 15 : జిల్లాలో వసతి గృహాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం పట్టణంలోని జ్యోతిబా పూలే గురుకుల హాస్టల్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు చేయించాలని, శానిటేషన్ పనులు రోజు చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల డైనింగ్ హాల్, టాయిలెట్స్‌ను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వసతి గృహాలపై నిర్లక్ష్యం వహించవద్దని వార్డెన్లను ఆదేశించారు. కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ రాజేశ్, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నాగవాణి

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

తొర్రూరు ఫిబ్రవరి 15 : గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలని సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు ఆటల్లో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ క్రీడలను ఏటా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం జెల్ల లక్ష్మీనారాయణ, పీడీలు ప్రవీణ్ రెడ్డి, నర్మదా మల్లయ్య, సునీత, జలకం శివకుమార్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోత్ వీరన్న నాయక్ పాల్గొన్నారు.

ధర్మభిక్షం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించాలి

కురవి, ఫిబ్రవరి 15 : రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించాలని గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోగుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ, సంఘం వ్యవస్థాపకుడు బొమ్మగాని ధర్మభిక్షం జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల సాధన కోసం సంఘాన్ని స్థాపించిన గొప్ప నాయకుడు ధర్మభిక్షం అని కొనియాడారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం ప్రతినిధులు చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్, బాలగాని నవీన్ గౌడ్, బండారి రమేశ్‌గౌడ్, గడ్డం బాబు, గోరు రాజన్న, కత్తి వీరన్న, బొమ్మగాని అనిల్, మోటపోతుల నాగరాజు, సీపీఐ నాయకులు బుర్ర సమ్మయ్య. కన్నె వెంకన్న, నిలుగొండ నాగేశ్వర్‌రావు, తురక రమేశ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

వాంకుడోత్ సింధు

మాలోత్ రతన్ సింగ్

డోర్నకల్, ఫిబ్రవరి 15 : డోర్నకల్ సెయింట్ అగ్నేష్ హైస్కూల్ విద్యార్థులు అథ్లెటిక్స్‌లో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వాంకుడోత్ సింధు 100 మీటర్లు, 600 మీటర్ల పరుగు పందెంలో, మాలోత్ రతన్‌సింగ్ 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని కరస్పాండెంట్ పసల ఆంథోని, ప్రిన్సిపాల్ హెలెన్ రాణి అభినందించారు.

మహబూబాబాద్ రూరల్ : విద్యార్థులకు బుక్స్, పెన్నులను అందజేస్తున్న గుగులోత్ కిషన్ నాయక్

బయ్యారం : సేవాలాల్ జయంతి వేడుకల్లో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బిందు

ఇనుగుర్తి : మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న గిరిజనులు

డోర్నకల్ : శివాలయంలో పూజలు చేస్తున్న బానోత్ బాలూ నాయక్

సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు
జిల్లాలో సేవాలాల్ జయంతి వేడుకలు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, ఫిబ్రవరి 15 : శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకుని, ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో నడువాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, శనిగపురంలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు. సేవాలాల్ చెప్పిన నీతి ధర్మాలను పాటించాలని కోరారు. కార్యక్రమంలో హల్యా నాయక్, బాబు, కరుణాకర్, వెంకన్న పాల్గొన్నారు. అలాగే, సేవాలాల్ జయంతి సందర్భంగా సాలార్ తండాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. మహ్మద్ రిజ్వానా, వెంకన్న, సాగర్, లలిత, విజయ, రమ్య, మనోహర్ పాల్గొన్నారు. బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో సేవాలాల్ జయంతి సందర్భంగా భోగ్ బండారో నిర్వహించారు. జడ్పీ మాజీ చైర్పర్సన్ ఆంగోత్ బిందు పాల్గొని మాట్లాడారు. అనంతరం అన్నదానం చేశారు. ఆంగోతు శ్రీకాంత్ నాయక్, రవి నాయక్, శ్రీను నాయక్, రాంజీ, కోటేశ్వరరావు నాయక్, మురళీకృష్ణ నాయక్, సునీల్ నాయక్, గోపాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్, మంగీలాల్ నాయక్, రూప్లా నాయక్, రామారావు నాయక్ పాల్గొన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో శీన్యతండా మాజీ సర్పంచ్ జాటోత్ అరుణ హరిచందర్ ఆధ్వర్యంలో గిరిజనులు డీజేతో నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. డోర్నకల్ శివారు శివాలయం వద్ద ఉన్న సేవాలాల్ ఆలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగ్ బండారో నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సేవాలాల్ సంఘం మండల అధ్యక్షుడు బానోత్ బాలూ నాయక్, హూన్యా నాయక్, సుమేర్ చంద్ జైన్, సకినాల వెంకన్న, రత్నం పాల్గొన్నారు. గార్ల బస్టాండ్ వద్ద భోగ్ భండారో నిర్వహించారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా హరి నాయక్, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు మాలోత్ శివ నాయక్, వీరూ నాయక్, మాజీ జడ్పీటీసీ ఝాన్సీలక్ష్మి, భూక్యా బాబులాల్ నాయక్ పాల్గొన్నారు. మరిపెడలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జి తేజావత్ అభినాయక్, మండల అధ్యక్షుడు జినక కృష్ణమూర్తి, గుగులోత్ మోహన్, గుగులోత్ లింగ నాయక్, మల్సూర్, వీరన్న, ప్రవీణ్ పాల్గొన్నారు. తొర్రూరు మండలం దుబ్బ తండా, బంజారా నగర్ శ్రీ అభయాంజనేయ ఆలయంలో సేవాలాల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భోగ్ బండారో కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ చైర్మన్ డాక్టర్ తేజావద్ బాలాజీ నాయక్, ధరావత్ జై సింగ్ నాయక్, భూక్యా తారా సింగ్, ధరావత్ శంకర్ టీచర్, భూక్యా హేమంత్, ధరావత్ నెహ్రూ టీచర్, భూక్యా శ్రీనివాస్ నాయక్, తేజావత్ ప్రేమ్ సింగ్ నాయక్, ధరావత్ రాజేశ్ పాల్గొన్నారు. నర్సింహులపేట మండలంలోని అజ్మీరాతండా, ఫకీరతండాల్లో ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు లావుడ్యా ఉదయ్ సొంత ఖర్చులతో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. హోమం నిర్వహించి, భోగ్ బడార్, అన్నదానం చేశారు. గిరిజన నాయకులు వెంకన్న, శంకర్, వీరన్న పాల్గొన్నారు. చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి మంచ్యాతండాలో స్థానికుడు డీఎస్ వెంకన్న ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ నూతన ఆలయాన్ని నిర్మించి, వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం హీర్యానాయక్, బాలాజీ, కిరణ్, కృష్ణ, ఏవో వీరాసింగ్, గ్రామస్తులు యాకి, వెంకన్న, మల్లయ్య, యాకన్న, గంగరాజు, గోపీకృష్ణ, రామచంద్రు పాల్గొన్నారు. కురవి మండలంలోని బలపాల శివారు లింగ్యా తండాలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి నిర్వహించారు. సంఘం జిల్లా నాయకుడు మాలోత్ కిషన్ నాయక్, బానోత్ దేవానాయక్, మాలోత్ నరేశ్, శంకర్ నాయక్, బాలు నాయక్, కస్సా నాయక్, రమేశ్, వెంకట్రామ నాయక్ పాల్గొన్నారు. అలాగే, నేరడ శివారు బాల్య తండాలో సేవాలాల్ సేన జిల్లా ప్రచార కార్యదర్శి భూక్యా నరేశ్ ఆధ్వర్యంలో భోగ్‌బండారో నిర్వహించారు. భూక్యా వెంకన్ననాయక్, సుక్య, ధర్మనాయక్, గణేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మహబూబాబాద్ రూరల్ : హౌసింగ్ బోర్డ్ కాలనీలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

గార్ల : సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ నాయకులు

నర్సింహులపేట : అజ్మీరాతండాలో పూజలు చేస్తున్న గిరిజన నాయకులు

తొర్రూరు : సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి, పూజలు చేస్తున్న లంబాడీ నాయకులు

చిన్నగూడూరు : ఉగ్గంపల్లిలో సేవాలాల్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న గిరిజనులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

HOUSE FOR SALE
★ ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన భట్టుపల్లి SR Prime Schoolకు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666/8309035091
NTW-27793

వృద్ధాశ్రమము
★హన్మకొండ వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9949189357, 7287998022
NTW-332460

HOUSE FOR SALE
★45 చ.గ.ల G+2 ఫర్నీషింగ్‌తో క్లియర్ టైటిల్ గలది. మెయిన్ రోడ్‌కు దగ్గరలో, రెనాల్డ్ స్కూల్ ఎదురుగా, ఎయిర్‌పోర్ట్ రోడ్, శంభునిపేట్, వరంగల్. సెల్: 9391565095/W: +18474431516.
NTW-6554

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్
★రామన్నపేటలో 70 గజాలు, 50 గ. G+1, 400 గజాలు, 72 గజాలు, 170 గజాలు G+2, 204 గజాలు G+2, 204 G+1, 66 G+2, 120 గజాలు చమన్ మావద్ద కలవు. సంప్ర: సెల్: 8096104080, 9292104080
NTW-326585

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565